# బలగం TV
BALAGAM
నిజమే మా బలం.. ప్రజలే మా బలగం
BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com
హైదరాబాద్ మంగళవారం , 12 నవంబర్-2024 balagamtv100@gmail.com పేజీలు-4


## ఇప్పుడే ఢిల్లీలో కాలు పెట్టా.. అప్పుడే వణికితే ఎలా..?

కాంగ్రెస్ నేతలపై కేటీఆర్ సెటైర్లు

3లో..



## గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై ప్రతి ఒక్కరు అవగాహన

మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి



2లో..

### కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో

# మైనారిటీలు పాత్ర కీలకం

- ఒకటి మోదీ పరివార్.. రెండోది గాంధీ పరివార్..: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో మైనారిటీలు కీలక పాత్ర పోషించారని, హిందూ , ముస్లింలు తెలంగాణ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మీరంతా అండగా ఉంటే విద్య, వైద్యం, ఉపాధి విషయంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుందామని అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకలు జరిగాయి... ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఉన్నవి రెండే పరివార్లు అని, ఒకటి మోదీ పరివార్ .. రెండోది గాంధీ పరివార్ అని అన్నారు. ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు మోదీ పరివార్ పనిచేస్తోందని, దేశ సమైక్యతకు గాంధీ పరివార్ కృషి చేస్తోందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ ప్రజలకు మెరుగైన విద్య అందించేందుకు ఆనాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ముస్లింలను మేము ఓటర్లుగా చూడటంలేదని, సోదరులుగా, కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క మైనారిటీని కూడా ఎమ్మెల్యేగా గెలిపించుకోలేదని, అందుకే మైనారిటీ మంత్రి ఇచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. కానీ షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారులుగా చేసామని, అమీర్ అలీ ఖాన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చామని, కార్పొరేషన్ పదవులు ఇచ్చామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరువాత ఇప్పటి వరకు సీఎంవోలో మైనారిటీ అధికారిని నియమించలేదని, మన ప్రభుత్వంలో సీఎంవోలో ఒక మైనారిటీ అధికారిని నియమించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో మైనారిటీలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందన్నారు. మోదీ పరివార్‌తో ఉండాలో.. గాంధీ పరివార్‌తో ఉండాలో మీరే నిర్ణయించుకోండన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకొచ్చేందుకు మైనారిటీలు కృషి చేయాలని పిలుపిచ్చారు. దేశంలో కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, మహారాష్ట్రలో మహావికాస్ అగాడి కూటమిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. దేశంలో మోదీని ఓడించి రాహుల్ గాంధీని ప్రధానిగా చూసే వరకు విశ్రమించొద్దని సీఎం రేవంత్ రెడ్డి పిలుపిచ్చారు.

# పేదలపై సీఎం రేవంత్‌ది కపట ప్రేమ..

### హరీష్‌రావు వ్యంగ్యాస్త్రాలు





**సిద్దిపేట జిల్లా:** మల్లన్న, కొండపోచమ్మ సాగర్ నిర్వాసితులపై ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కపట ప్రేమ చూపిస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హరీష్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు.మల్లన్న సాగర్ , కొండపోచమ్మ నిర్వాసితులకు పాత ఇళ్లకు రూ. 694 కోట్లు, ఇంటి యజమానికి ఉపాధి కింద రూ. 7 లక్షల 50వేలను బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చామని గుర్తు,చేశారు. అన్ని వసతులతో కూడిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇచ్చామని స్పష్టంచేశారు. పెళ్లికాని పిల్లలకు 250 గజాల ఖాళీ స్థలం, రూ 5 లక్షలు ఇచ్చామని గుర్తుచేశారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్లను గజ్వేల్ పట్టణ నడిబొడ్డున ఇచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే హైదరాబాద్‌లో మూసీ దగ్గర ఉన్న ఇళ్లను కూల్చివేసిందని అన్నారు. ఆ బాధితులకు మాజీ సీఎం కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను రేవంత్ రెడ్డి ఇప్పుడు పేదలకు పంచి గొప్పలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఎలాగైతే భూ నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను కట్టి ఇచ్చినట్లుగా రేవంత్ రెడ్డి కూడా కట్టి ఇవ్వాలని హరీష్‌రావు కోరారు.మూసీ బాధితులకు గచ్చిబౌలిలో 250 గజాల ఇల్లు కట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మల్లన్న సాగర్‌లో బాధితులకు కేసీఆర్ అన్యాయం చేసిండా లేక మూసీలో రేవంత్ అన్యాయం చేస్తుండా? అని అడిగారు. కేసీఆర్ ప్రభుత్వంలో 675 ఎకరాల్లో భారత దేశంలో నెంబర్ వన్ ఆర్ అండ్ ఆర్ కాలనీని తమ ప్రభుత్వంలో నిర్మించి ఇచ్చామని అన్నారు. పేదల కోసం కేసీఆర్ డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కట్టి ఇస్తే.. ఇప్పుడు మూసీ బాధితులకు ఇచ్చి రేవంత్ డబ్బా కొట్టు కుంటున్నారని విమ ర్శించారు. మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు డబల్ బెడ్రూమ్ ఇళ్లు ఇవ్వలేదని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని హరీష్‌రావు మండిపడ్డారు.గజ్వేల్‌లో 3414 డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కట్టి ఇచ్చినట్లు తెలిపారు. గచ్చిబౌలిలో 470 ఎకరాల్లో ఉన్న ప్రభుత్వ భూమిలో మూసీ బాధితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను రేవంత్‌రెడ్డి కట్టి ఇవ్వాలని కోరారు. 8 వేల మంది బాధితులకు 250 గజాల ఇంటి స్థలాలు ఇచ్చి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇచ్చామని వివరించారు. తాము 30 లక్షల ఇళ్లు కట్టి ఇచ్చామని.. మూసీ బాధితులకు రేవంత్ రెడ్డి ఏం ఇచ్చారని ప్రశ్నించారు. ముంపు గ్రామాల బాధితులకు రూ. 2 వేల కోట్లు కేసీఆర్ ఖర్చు పెట్టారని గుర్తు,చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చి ఏడాది అయిన మల్లన్న సాగర్ నిర్వాసితులకు రూపాయి అయిన ఇచ్చారా అని నిలదీశారు. రేవంత్‌వి సొల్లు వాగుడు , అబద్ధాలు , గ్లోబల్స్ ప్రచారమేనని హరీష్‌రావు ఎద్దేవా చేశారు.తమ ప్రభుత్వంలో తునికి బొల్లారంలో 400 ఎకరాల్లో భూ నిర్వాసితుల కోసం ఇండస్ట్రియల్ పార్క్ కట్టామని అన్నారు. వర్గల్ మండలంలో పరిశ్రమలు రాకుండా కాంగ్రెస్ నేతలు అడ్డు పడుతున్నారని ధ్వజమెత్తారు. ఆ రోజు కోర్టుల్లో ఉండి ప్రాజెక్టలను అడ్డుకున్నారని మండిపడ్డారు. ఇప్పుడేమో రూపాయి ఇవ్వకుండా కాంగ్రెస్ నేతలు గ్లోబెల్స్ ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మల్లన్న సాగర్ నిర్వాసితుల్లో మిగిలిన వారికి రేవంత్ ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## బీసీ ల గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదు



వివరాలు 2లో..

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## పచ్చని పంట పొలాల్లో ఫార్మా చిచ్చు



రేవంత్‌రెడ్డి పై హరీశ్ రావు ఫైర్

వివరాలు 3లో..

## సీఎం రేవంత్ రెడ్డి ఇలాకాలో ఫార్మా బాధితుల కన్నెర్ర..

3లో..

వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై రాళ్ల దాడి

### ఫోన్ ట్యాపింగ్ కేసులో

# సంచలనం

### ఆ నేతకు నోటీసులు..



ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన పరిణామం చోటు చేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు అధికారులే జైలుకు వెళ్లగా.. ఇప్పుడు నేతల వంతు వచ్చింది. తాజాగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు ఈ కేసులో సమన్లు జారీ చేశారు పోలీసు ఉన్నతాధికారులు. ఇవాళ జూబ్లీహిల్స్‌లోని పోలీస్ స్టేషన్‌కు రావాలంటూ నోటీసులు ఇచ్చారు పోలీసులు. మాజీ ఎమ్మెల్యేకు నోటీసులు జారీ అవడంతో రాజకీయవర్గాల్లో సంచలనం రేకెత్తుతోంది. మొదటిసారిగా ఫోన్ ట్యాపింగ్ కేసులో రాజకీయ నాయకుడికి నోటీసులు జారీ కావడంతో.. ఉత్కంఠ నెలకొంది. నెక్స్ట్ నోటీసులు అందుకునేది ఎవరా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రమేయం ఉన్నట్లు విచారణలో పోలీసులు గుర్తించారు. తన ప్రత్యర్థుల ఫోన్లు ట్యాప్ చేసి నిఘా ఉంచినట్లు నిర్ధారించారు. ఈ నేపథ్యంలోనే.. ఆయనకు నోటీసులు జారీ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసులో ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులు అరెస్ట్ అవగా.. రాజకీయ నాయకులు కూడా అరెస్ట్ అవుతారంటూ కాంగ్రెస్ నేతలు ప్రకటిస్తూ వస్తున్నారు. ఇలాంటి తరుణంలో.. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తికి నోటీసులు జారీ చేయడంపై మరింత ఉత్కంఠగా మారింది. ఇప్పటి వరకు అధికారులు.. ఇక నుంచి రాజకీయ నేతల వరుస వచ్చిందనే టాక్ నడుస్తోంది. మరి నెక్స్ట్ ఎవరికి నోటీసులు జారీ చేస్తారు? ఎవరెవరికి ఈ కేసులో ప్రమేయం ఉందోననే ఆసక్తి ప్రజల్లో నెలకొంది. ముఖ్యంగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అన్నట్లు పొలిటికల్ బాంబులు ఈ కేసులోనే పేలనున్నాయా? మరేదైనా కేసులు ఉన్నాయా? అనే చర్చ నడుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా ఏ1 ప్రభాకర రావు, రిటైర్డ్ ఐపీఎస్, ప్రణీత్ రావు డీఎస్పీ, ఏ3 రాధాకిషన్ రావు, రిటైర్డ్ అదనపు ఎస్పీ, ఏ4 భుజంగ రావు, అదనపు ఎస్పీ, ఏ5 తిరుపతన్న, అదనపు ఎస్పీ, రిటైర్డ్ అదనపు ఎస్పీ వేణుగోపాల్ రావు, గట్టుమల్లు భూపతి అరెస్ట్ అయ్యారు. ప్రభాకర రావు ఒక్కరే విదేశాల్లో ఉన్నారు. వీరంతా కలిసి ప్రతిపక్ష నాయకులు, అధికార పక్ష నాయకులు, సినిమా, వ్యాపార ప్రముఖుల ఫోన్లను ట్యాప్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రణీత్ రావు అరెస్ట్‌తో ఈ వ్యవహారం మొత్తం బయటపడింది. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం.. ప్రత్యేక బృందంతో విచారణ జరిపించింది. ఈ కేసును విచారించే కొద్ది కొత్త కొత్త కోణాలు వెలుగు చూస్తున్నాయి. రాజకీయ నాయకుల ప్రమేయం ఉందని నిర్ధారించారు పోలీసులు. రేపో మాపో పొలిటికల్ లీడర్స్‌కి కూడా నోటీసులు అందజేస్తారనే ప్రచారం జరిగింది. దానికి కొనసాగింపుగానే.. సోమవారం నాడు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు నోటీసులు జారీ చేశారు పోలీసులు.

# కొడుకు చేతిలో తండ్రి హతం

### గొడ్డలితో తండ్రిని చంపిన కొడుకు



**హైదరాబాద్:** కొడుకు చేతిలో తండ్రి హత్య చేయబడ్డ సంఘటన మండలంలోని చల్లేడు గ్రామంలో చోటుచేసుకుంది గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన కట్కూరి రామచంద్రం( 63) అతనికి నలుగురు కుమారు ఒక కుమార్తె 14 సంవత్సరాల క్రితం తన భార్య ధనమ్మ మృతి చెందింది అప్పటినుండి రామచంద్రం తనకున్న ఎకరం భూమిని సాగు చేసుకుంటూ శుభకార్యాలకు వంట పనికి వెళ్లేవాడు తన పెద్ద కుమారుడైన నరసింహ రెండో భార్య కుటుంబ కలహాలతో 12 సంవత్సరాల క్రితం పురుగుల మందు తాగి మృతి చెందింది ఆ కేసులో తండ్రి కొడుకు జైలు శిక్ష అనుభవించారు ఆ కేసును ఉపసంహరించుకునే సమయంలో నిందితుడైన నరసింహ కు ఇతర వ్యక్తుల దగ్గర లక్ష రూపాయలు అప్పుగా ఇప్పించాడు ఆ అప్పును తీర్చమని కొడుకుకు పలుమార్లు చెప్పిన వినిపించుకోకుండా అప్పు విషయంలో తండ్రి కొడుకులు గొడవపడేవారు అదే క్రమంలో సోమవారం సాయంత్రం ఇంటి దగ్గర ఉన్న కొడుకును అప్పు ఎప్పుడు తీరుస్తావని అడిగినందుకు మద్యం మత్తులో ఉన్న కొడుకు నరసింహ తండ్రితో గొడవ పడుతూ గొడ్డలితో తండ్రిపై దాడి చేశాడు ఆ దాడిలో రామచంద్రం అక్కడికక్కడే మృతి చెందాడు విషయం తెలుసుకున్న చండూర్ సీఐ ఏ వెంకటయ్య సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించారు హత్యకు వాడిన గొడ్డలిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు నిందితుడు పరారీలో ఉన్నాడు...

## ఆరాంఘర్‌లో భారీ అగ్నిప్రమాదం



వివరాలు 3లో..





# పచ్చని పంట పొలాల్లో ఫార్మా చిచ్చు

## రేవంత్‌రెడ్డి పై హరీశ్ రావు ఫైర్



హైదరాబాద్ : గరీబీ హటావో అని ఇందిరా గాంధీ పిలుపునిస్తే..ఫార్మా సిటీ పేరుతో పచ్చని పంట పొలాల నుంచి కిసాన్ హటావో అని రేవంత్ రెడ్డి పిలుపునిస్తున్నాడని మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. వికారాబాద్ జిల్లా ఫార్మా సిటీ ఘటన పట్ల ఆయన ఘాటుగా స్పందించారు. రేవంత్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని మండిపడ్డారు. ఈరోజు ఆ రాయి ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన వికారాబాద్ రైతన్నల నెత్తిన పడింది. అందుకే రైతులు రేవంత్ మీద ఉన్న కోపాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారుల మీద చూపుతున్నారని తెలిపారు.రేవంత్ చేస్తున్న అసమర్థ పాలనకు ఐఏఎస్‌లు, ప్రభుత్వ అధికారులు ప్రజాగ్రహానికి గురవుతున్నారు. ఫార్మా సిటీ కోసం నాడు కేసీఆర్ హైదరాబాద్ దగ్గరగా, కాలుష్యం లేకుండా, జీరో వ్యర్థాలతో 15 వేల ఎకరాలు సేకరించి సిద్ధం చేసిండు. పర్యావరణం, అటవీ సహా అన్ని రకాల అనుమతులు వచ్చినా దాన్ని పక్కన బెట్టి పచ్చటి పొలాల్లో రేవంత్ ఫార్మా చిచ్చు పెడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జహీరాబాద్ న్యాల్కల్ మండలంలోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొందని గుర్తు చేశారు. రియల్ ఎస్టేట్ దందా కోమే..ఫార్మా సిటీ కోసం సేకరించిన భూమిని తన రియల్ ఎస్టేట్ దందా కోసం వినియోగించే కుట్రతో ఈ సమస్య మొదలైందని ఆరోపించారు. నీ మీద, నీ పాలన మీద తిరగబడని వర్గం ఏదైనా ఉందా రేవంత్ రెడ్డి?ఇప్పటికైనా పిచ్చి పనులు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని హితవు పలికారు. పచ్చని పొలాల్లో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి ఇలాకాలో ఫార్మా సిటీకి వ్యతిరేకంగా రైతులు ఆందోళనలు చేపట్టారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కారుపై గ్రామస్తులు రాళ్లతో దాడి చేశారు. ఫార్మా విలేజ్ భూసేకరణపై చర్చించేందుకు కలెక్టర్, తహశీల్దార్ లగచర్ల గ్రామానికి వెళ్లారు. అయితే ఊరికి 2 కి.మీ. దూరంలో గ్రామసభ ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు నిరసన తెలిపారు. కలెక్టర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కలెక్టర్, తహసీల్దార్ వాహనాలపై గ్రామస్తులు దాడి చేశారు. ఈ దాడిలో మూడు వాహనాలు ధ్వంసమయ్యాయి. కలెక్టర్‌పై ఓ మహిళ చేయి చేసుకున్నట్లు సమాచారం. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో భారీగా పోలీసులను మోహరించారు.

# ఇప్పుడే ఢిల్లీలో కాలు పెట్టా.. అప్పుడే వణికితే ఎలా..?

## కాంగ్రెస్ నేతలపై కేటీఆర్ సెటైర్లు



**న్యూఢిల్లీ :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. నేను ఇప్పుడే ఢిల్లీలో అడుగుపెట్టాను.. అప్పుడే హైదరాబాద్ ప్రకంపనలు ప్రారంభమైనట్లు తెలిసింది. అప్పుడే వణికితేఎలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్ అవినీతి, అక్రమాలపై కేంద్రానికి ఫిర్యాదు చేసేందుకు కేటీఆర్ సోమవారం మధ్యాహ్నం ఢిల్లీకి వెళ్లిన సంగతి తెలిసిందే.అమృత్ పథకం టెండర్లలో రేవంత్ తన బావమరది సృజన్ రెడ్డికి లాభం చేకూర్చేలా అధికార దుర్వినియోగానికిపాల్పడ్డారని,ఈ విషయం లేఖ ద్వారా కేంద్ర మంత్రి మనోహర్ లాల్‌ఖట్టర్‌దృష్టికితీసుకెళ్ళడంజరిగింది.ఇప్పుడు కేంద్ర మంత్రిని నేరుగా కలిసి ఈ విషయంపై ఫిర్యాదు చేసేందుకు కేటీఆర్ ఢిల్లీకి వెళ్లారు.

# మాజీ సర్పంచుల ఆందోళన..

## అరెస్ట్ చేసిన పోలీసులు



రాజన్న సిరిసిల్ల : ప్రభుత్వం పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తాజా మాజీ సర్పంచులు సిరిసిల్ల కలెక్టరేట్ ప్రధాన కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. సర్పంచ్‌ల ఫోరం జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించడతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వివాదం జరగడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రభుత్వం వెంటనే స్పందించి బాకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా, ఆందోళన చేస్తున్న తాజా మాజీ సర్పంచులను పోలీసులు అరెస్టు చేసి పోలీసు హెడ్ క్వార్టర్స్‌కు తరలించారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఇలాకాలో ఫార్మా బాధితుల కన్నెర్ర..

## వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై రాళ్ల దాడి



**కోస్గి :** సీఎం రేవంత్ రెడ్డి ఇలాకాలో ఫార్మా సిటీకి వ్యతిరేకంగా రైతులు ఆందోళనలు చేపట్టారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కారుపై గ్రామస్తులు రాళ్లతో దాడి చేశారు. ఫార్మా సిటీ భూసేకరణపై చర్చించేందుకు కలెక్టర్, తహశీల్దార్ లగచర్ల గ్రామానికి వెళ్లారు. అయితే ఊరికి 2 కి.మీ. దూరంలో గ్రామసభ ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు నిరసన తెలిపారు. కలెక్టర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కలెక్టర్, తహసీల్దార్ వాహనాలపై గ్రామస్తులు దాడి చేశారు. ఈ దాడిలో మూడు వాహనాలు ధ్వంసమయ్యాయి. కలెక్టర్‌పై ఓ మహిళ చేయి చేసుకున్నట్లు సమాచారం. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో భారీగా పోలీసులను మోహరించారు.

# లారీ కిందకు దూసుకెళ్లిన యువతి..

## మానవత్వాన్ని చాటుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్




కరీంనగర్ : కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా హుజు రాబాద్ నియోజకవర్గం సింగాపూరం సమీపంలో ఓ యువతి రోడ్డు ప్రమాదానికి గురైంది. మానకొండూర్ మండలం ఖెల్లడ గ్రామానికి చెందిన దివ్యశ్రీ అనే యువతి ప్రమాదవశాత్తు లారీ కింద ఇరుక్కుపోయింది. ఇదే సమయంలో ములుగు పర్యటనకు వెళ్తున్న బండి సంజయ్ ప్రమాదాన్ని గమనించి తన వాహనాన్ని పక్కకు ఆపారు. అటువైపు వెళ్తున్న లారీలను ఆపి జాకీలు, కత్తెర తెప్పించి సహాయక చర్యలు చేపట్టారు. స్థానికులు యువతి జుట్టు కత్తిరించి లారీ కింద నుంచి బయటకు తీసి ప్రాణాలు కాపాడారు. గాయపడిన యువతిని కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, చికిత్సకు అయ్యే ఖర్చును తానే చెల్లిస్తానని మంత్రి సంజయ్ హాస్పిటల్ వర్గాలకు తెలిపారు. సకాలంలో స్పందించి యువతిని కాపాడిన మంత్రిని పలువురు ప్రశంసించారు.

# ఆరాంఘర్‌లో భారీ అగ్నిప్రమాదం..

## దట్టంగా కమ్ముకున్న పొగలు



హైదరాబాద్ : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని ఆరాంఘర్‌లో సోమవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మహీంద్రా షోరూమ్ వెనుక ప్రాంతంలో ఉన్న ఓ గోడౌన్‌లో మంటలు చెలరేగాయి. దీంతో ఆ ప్రాంతంలో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను ఆర్పేశాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.అత్తాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఎంఎం పహాడీలోనూ అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. ఎంఎం పహాడీలోని స్క్రాప్ గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన స్థానికులు అక్కడ్నుంచి పరుగులు తీశారు. 2 ఫైరింజన్ల సాయంతో మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# కలెక్టర్ పై దాడిని ఖండిస్తూ జిల్లా అధికారుల నిరసన..



వికారాబాద్:జిల్లా మెజిస్ట్రేట్‌గా అత్యున్నత పోస్టుల్లో ఉన్న జిల్లా కలెక్టర్ పైన దాడి చేస్తే కింది స్థాయి ఉద్యోగులమైన మా పరిస్థితి ఏమిటని..? కొడంగల్ దుద్యాల మండలం లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పై జరిగిన దాడిని ఖండిస్తూ.. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ట్రెస్సా ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం ఫార్మా విలేజ్ కోసం భూ సేకరణలో భాగంగా కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో రైతులతో మాట్లాడడానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, కాడ ప్రత్యేక అధికారి, స్థానిక మండల ఎమ్మార్వో, రెవెన్యూ అధికారులు అక్కడికి వెళ్లగా.. కలెక్టర్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ గ్రామ ప్రజలు చట్ట విరుద్ధంగా అధికారులపై దాడికి దిగారు. అక్కడితో ఆగకుండా కలెక్టర్, అధికారుల కార్లపై రాళ్లు, కర్రలతో దాడి చేయడంతో కలెక్టర్‌తో అధికారులు, చివరికి పోలీసులు సైతం అక్కడ నుంచి కారులో తప్పించుకొని పారిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉంటే కలెక్టర్ పై గ్రామస్తులు దాడి చేసే సమయంలో కలెక్టర్ కు సెక్యూరిటీగా పోలీసులు కూడా లేకపోవడంతో ఎస్పీ నారాయణ రెడ్డి విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది. జిల్లాలో కలెక్టర్ కె భద్రత లేనప్పుడు సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని జిల్లా ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## పెన్ డౌన్ కు పిలుపునిచ్చిన జిల్లా ట్రెస్సా..

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఇతర రెవెన్యూ అధికారులపై జరిగిన దాడిని నిరసిస్తూ సోమవారం సాయంత్రం ట్రెస్సా ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం జిల్లాలోని అన్ని శాఖల అధికారులు నిరసన చేపట్టారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని, వారికి జీవిత ఖైదు విధించే వరకు విధులు బహిష్కరిస్తున్నామని వెల్లడించారు. మంగళవారం నుంచి ప్రభుత్వ కార్యాలయాలు తెరిచేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్యాలయాల దగ్గరకు వెళ్లిన, కార్యాలయం తాళాలు తీయకుండా పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ప్రకటించారు. ముఖ్యమంత్రి, స్పీకర్ సొంత జిల్లాలోని పరిస్థితి ఇలా ఉంటే మేము ఉద్యోగాలు ఎలా చేయాలని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించే వరకు నిరసన ఆపేదే లేదని, ఉద్యోగాలు పోయిన వెనకడుగు వేయమని స్పష్టం చేశారు.

## రైతులు మాపై దాడి చేయలేదు : మీడియాతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్..


దుద్యాల మండలంలో జరిగిన దాడి పట్ల జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పందించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మాపై రైతులు ఎలాంటి దాడి చేయలేదని, అక్కడకి ఇతర వ్యక్తులు వచ్చి ఏదో కొంత తెలియని పరిస్థితి క్రియేట్ చేశారు. అనుకోకుండా జరిగిన సంఘటన అది. దయచేసి దాన్ని దాడి అని సంబోధించవద్దు. రైతులు మాతో మాట్లాడడానికి అక్కడికి రమ్మని పిలిచారు అంటూ కలెక్టర్ వివరాలు ఇచ్చారు. ఇదిలా ఉంటే కలెక్టర్ మాట్లాడిన విధానం వెనుక ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాలు ఉండవచ్చని చర్చ నడుస్తుంది. సీఎం సొంత జిల్లా కావడంతో సమస్య పెద్దది కాకుండా సద్దుమణిగించే ప్రయత్నం చేస్తున్నట్లు ప్రతిపక్ష నేతలు చర్చించుకుంటున్నారు.

# కూటమి తొలి బడ్జెట్...సూపర్ సిక్స్ అలా ఫిక్స్

మొత్తానికి అధికారం దక్కిన అయిదు నెలల తరువాత టీడీపీ కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ని సభలో ప్రవేశపెట్టింది. అయితే ఈ బడ్జెట్ కోసం రెండు కళ్ళూ కాదు కోటి కళ్ళు అరువు తెచ్చుకుని మరీ ఏపీలోని జనాలు అంతా ఎదురుచూశారు. ఆర్థిక మంత్రిగాపయ్యావుల కేశవ్ తొలి సారి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో టీడీపీ అధినేత కూటమి నాయకుడుచంద్రబాబు మీద ప్రశంసలతో ఆయన గతంలో చేసిన కొన్ని వ్యాఖ్యలను జోడించి మరీ ప్రసంగం పూర్తి చేశారు.దాదాపుగామూడు లక్షల కోట్లతో బడ్జెట్‌ని ప్రవేశపెట్టారు.కానీ ఈబడ్జెట్ కేవలం నాలుగు నెలల కోసమే అన్నది గమనించాల్సి ఉంది. జూన్ నుంచి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆనాటి నుంచి గత అయిదు నెలలుగా చేసిన ఖర్చు వివిధ రంగాలకు పెట్టిన ఖర్చుని కూడా బడ్జెట్ లో చూపించారు. అదే సమయంలో రానున్న నాలుగు నెలలలో ఏ విధంగా ఖర్చు చేయబోతున్నది కూడా పేర్కొంటూ భారీ అంకెలను చూపించారు.మొత్తానికి బడ్జెట్ లో అన్ని రంగాలకు కేటాయింపులు బాగానే ఉన్నాయి. కానీ టీడీపీకూటమి ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్‌పేరుతో ఆరు హామీల సంగతేంటి మహానుభావా అంటే దానికి మాత్రం బడ్జెట్‌నిఎంతచూసినా అర్థం కాలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అవి సామాజిక పెన్షన్ పెంపు, అలాగే ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం. అదే విధంగా అన్నార్తుల కోసం ఏపీలో పట్టణాలలో దాదాపుగా రెండు వందల చోట్ల ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్లు. వీటి గురించి బడ్జెట్ లో బాగానే చెప్పారు. ఇక తల్లికి వందనం గురించి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అమలు చేస్తామని చెబుతూ త్వరలో అన్నారు. మరి ఆ త్వవలో ఎపుడు అనదే ప్రశ్నగా ఉంది. ఎందుకంటే మరో నాలుగు నెలలలో 2024-24 విద్యా సంవత్సవం ముగిసిపోతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో చేస్తారా లేక 2025-26లో చేస్తారా అన్న ధర్మ సందేహాలు అయితే వస్తున్నాయి. ఒక తల్లికి ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ ఒక్కొక్కరికీ ఇరవై వేల వంతున ఈ పథకం కింద నగదు జమ చేయడం ముఖ్య ఉద్దేశ్యం. ఇక చూస్తే బడ్జెట్ లో ఉన్నత విద్యా రంగానికి 2,326 కోట్ల రూపాయలు చూపించారు. అదే పాఠశాల విద్యకు మాత్రం 29,909 కోట్ల రూపాయలు కేటాయించారు. ఇందులో నుంచి తల్లికి వందనం నిధులు ఇస్తారా అన్నది కూడా చర్చకు వస్తోంది. ఇక రైతులకు భరోసా కింద అన్న దాతా సుఖీభవ పథకం అమలు చేస్తామని చెప్పారు. అది కూడా ఏడాదికి ఇరవై వేల రూపాయలు. బడ్జెట్ లో చెప్పింది ఏంటి అంటే కేంద్రం ఏటా ఇచ్చే పీఎం కిసాన్ పథకం కింద ఆరు వేలతో కలుపుకుని అని. అంటే అది కాకుండా కూటమి ప్రభుత్వం అచ్చంగా ఇచ్చేది 14 వేల కోట్ల రూపాయలు అన్న మాట. మరి అది ఎప్పటి నుంచి ఇస్తారు ఏమిటి అంటే దీనికి కూడా త్వరలో అన్న జవాబే వస్తోంది. ఇక చూస్తే ఈ పథకం కోసం కేటాయిచింది 4,500 కోట్ల రూపాయలు మాత్రమే అని అంటున్నారు. మొత్తం ఏపీలో రైతులు 52 లక్షల మంది ఉన్నారని వారందరికీ ఈ పథకాన్ని వర్తింపజేయాలి అనుకుంటే పది వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని అందులో సగం కంటే తక్కువే కేటాయింపులు జరిగాయని అంటున్నారు. ఇక ఉచిత బస్సు పథకం గురించి చూస్తే ఏపీలో కొత్తగా 1400 కి పైగా బస్సులు కొనాల్సి ఉంది. దానికి ఖర్చు అవుతుంది. బడ్జెట్ లో కేటాయింపులు ఏమి జరిగాయో చూడాల్సి ఉంది. ఈ పథకం గురించి మంత్రి పయ్యావుల చెబుతూ త్వరలో అనే పేర్కొన్నారు. సో ఇది కూడా కచ్చితమైన తేదీ అయితే చెప్పలేదు. ఇక బడ్జెట్ దాకా రాకుండా మిస్ అయిన సూపర్ సిక్స్ హామీలు చూస్తే కనుక ఉద్యోగం అయినా ఇస్తాం లేదా నెలకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి అయినా ఇస్తామని ఒక సూపర్ హామీ కూటమి పెద్దలు ఇచ్చారు. బడ్జెట్ లో చూస్తే ఆ హామీ గురించి ప్రస్తావన అయితే లేదని నిరుద్యోగ యువత పెదవి విరుస్తోంది. అదే విధంగా 18 నుంచి 59 ఏళ్ళ మధ్య వయసు కలిగిన ప్రతీ మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని మహా శక్తి పథకంగా కూటమి ఎన్నికల్లో హామీ ఇచ్చింది.

# రాష్ట్రంలో 13 మంది ఐఏఎస్‌లు బదిలీ..

## జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబరితి




హైదరాబాద్ : రాష్ట్రంలో మళ్లీ ఐఏఎస్‌ల బదిలీలు జరిగాయి. ఈ సారి 13 మంది ఐఏఎస్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. పర్యాటకం, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ కార్యదర్శిగా స్మితా సబర్వాల్ నియామకం అయ్యారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ కార్యదర్శిగా స్మితా సబర్వాల్ అదనపు బాధ్యతల్లో కొనసాగనున్నారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఇ.శ్రీధర్,దేవాదాయశాఖ కమిషనర్‌గా శ్రీధర్‌కే అదనపు బాధ్యతలు అప్పగించారు. మహిళ, శిశు సంక్షేమం, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా అనితా రామచంద్రన్, జీహెచ్ఎంసీ కమిష నర్‌గా ఇలంబరితి, రవాణా శాఖ కమిషనర్‌గా కే సురేంద్ర మోహన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా సీహెచ్ హరికిరణ్, ట్రాన్స్ కో సీఎండీగా కృష్ణ భాస్కర్, డిప్యూటీ సీఎం ప్రత్యేక కార్యదర్శిగా అదనపు బాధ్యతల్లో కూడా కృష్ణ భాస్కర్ కొనసాగనున్నారు.ఆరోగ్యశ్రీట్రస్టు సీఈవోగా శివశంకర్, పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధిడైరెక్టర్‌గా సృజన నియామకం అయ్యారు.

# పులివెందుల పౌరుషం ఉంటే అసెంబ్లీకి రా..

## జగన్‌కు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సవాలు



మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై ఏపీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మండిపడ్డారు. నీతి నిజాయితీ ఉంటే, దమ్ముంటే అసెంబ్లీకి రావాలని సవాలు విసిరారు. రోడ్ల అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని తెలిపారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎవరి తప్పులేంటో అసెంబ్లీలో చర్చిద్దామని అన్నారు. తప్పులు చేసినందుకే భయపడి.. జగన్ అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు.జగన్ అసెంబ్లీకి వస్తే మాట్లాడేందుకు మైక్ ఇస్తామని బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. పులివెందుల పౌరుషం ఉంటే జగన్ అసెంబ్లీకి రావాలని సవాలు విసిరారు. జగన్‌కు ప్రజలే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని అన్నారు. ప్రజలే పక్కన పెట్టి నా జగన్‌కు సిగ్గురావడం లేదని మండిపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో వైసీపీ విధ్వంసం సృష్టించిందని అన్నారు. దీంతో పెట్టుబడిదారులు సైతం రాష్ట్రం నుంచి వెళ్లిపోయారని అన్నారు. ఇలాగే వ్యవహరిస్తే చివరకు ఒక్క సీటు కూడా ఆ పార్టీకి రాదని జోస్యం చెప్పారు. పోర్టులపై జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే ఊరుకోమని హెచ్చరించారు. తప్పు చేసినవారిని కచ్చితంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు.

# ఇది ప్రజాపాలన కాదు.. ప్రజలు తిరగబడుతున్న పాలన..

## కేటీఆర్ ట్వీట్



**హైదరాబాద్ :** వికారాబాద్ జిల్లాలో ఫార్మా సిటీకి వ్యతిరేకంగా ప్రభు త్వ అధికారులపై ప్రజలు తిరగబడ్డ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ స్పందించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులపై రైతులు, మహిళలు కర్రలు, రాళ్లతో దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ.. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజలు తిరగబడుతున్న పాలన.. ఏడాదిలోనే ఎదురీదుతున్న పాలన అని పేర్కొన్నారు. ఆంక్షలు పెట్టి.. ప్రజాకాంక్షలను తొక్కేస్తామంటే తెలంగాణ నేల ఊరుకోదు.. తిరగబడుతుంది.. తరిమికొడుతుంది.. తస్మాత్ జాగ్రత్త అని కేటీఆర్ హెచ్చరించారు.





# ప్రతిసారీ ఆశ్చర్యపరిచే ఆ నటుడంటే ఇష్టం



## హీరో సూర్య


తమిళ స్టార్ హీరో సూర్యకు ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసిందే. ప్రేక్షకులతో పాటు, సినీపరిశ్రమ సహనటులు అతడంటే విపరీతంగా అభిమానిస్తారు. సూర్య నటన, ఎనర్జీ, డౌన్ టు ఎర్త్ స్వభావాన్ని అందరూ ఇష్టపడతారు. అయితే అతడు ఏ నటుడిని అమితంగా ఇష్టపడతారు? ఈ ప్రశ్నకు కంగువ ఇంటర్వ్యూలో సూర్య స్వయంగా జవాబిచ్చారు. ఇటీవలి మలయాళ చిత్రాల్లో తాను నటించాలనుకునేంతగా తనకు నచ్చిన సినిమా ఏది? అని ప్రశ్నించగా, 2024 కామెడీ మూవీ 'ఆవేశం' లో ఫహద్ ఫాసిల్ పాత్ర ఇష్టమైనదని అన్నారు. ఆవేశం సినిమా తనకు ఎంతో ఇష్టమైనదని, ఫహద్ ఫాసిల్ నటన ఆశ్చర్యపరిచిందని అన్నారు సూర్య. "ఆవేశం నాకు చాలా నచ్చింది. డైరెక్షన్ చాలా బాగుంది. అతడు (ఫహద్) నన్ను నవ్వించాడు. ప్రతిసారీ అతడు ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తాడు. అతని సినిమాలో ఏం జరుగుతుందో మనకు ఎప్పటికీ తెలియదు" అంటూ 'ఆవేశం' సినిమా గొప్పతనాన్ని కీర్తించాడు. ఫహద్ ఫాసిల్ సినిమాల భవిష్యత్తు విజయం గురించి కచ్చితంగా అంచనా వేయలేం. కానీ ఆశ్చర్యకరమైన అంశాన్ని మెయింటెయిన్ చేసినందుకు అతడిపై సూర్య ప్రశంసలు కురిపించాడు. ఫహద్ ఎంచుకునే ప్రతి ప్రాజెక్ట్ తనను ఎలా ఆకర్షిస్తాయో వర్ణించాడు. ఫహద్ అద్భుతమైన సినిమాలు తీస్తున్నాడు. ఒక నటుడిగా ఎలాంటి సినిమానైనా ఇవ్వగలడు.. ఫహద్ థియేటర్లలో ప్రజలను అలరిస్తూనే ఉంటాడు.. అదే సమయంలో తనకు, తన చిత్ర పరిశ్రమకు హద్దులు విధించాడు.. అని పొగిడేశారు సూర్య. ఆవేశంలో ఫహద్ పాత్ర నిజానికి చాలా మంది విమర్శకుల ప్రశంసలు పొందింది. ఇందులో అతడి నటన అందరికీ నచ్చింది. కచ్చితమైన కామిక్ టైమింగ్ తో గొప్ప ప్రశంసలు పొందాడు ఫహద్. ఇప్పటికీ అతడి అత్యుత్తమ నటప్రదర్శనలలో ఒకటిగా పరిగణిస్తారు. అంతేకాకుండా ఆవేశం కథాంశం, స్టంట్స్, స్క్రిప్ట్, దర్శకత్వం సహా ఈ చిత్రానికి సంబంధించిన ఇతర అంశాలు కూడా విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్నాయి. కెరీర్ మ్యాటర్ కి వస్తే...ఫహద్ ఈ ఏడాది వరుస చిత్రాల్లో నటిస్తున్నాడు. ఇటీవల రజనీకాంత్ నటించిన %-%వేట్టయాన్%-%లో అతడు చెప్పుకోదగ్గ నటనను ప్రదర్శించాడు. తదుపరి అల్లు అర్జున్ %-%పుష్ప 2: ది రూల్%-%లో ఐపిఎస్ భన్వర్ సింగ్ సెఖావత్‌గా తన పాత్రను రిపీట్ చేస్తున్నారు. సైకలాజికల్ క్రైమ్ థ్రిల్లర్ బౌగెన్‌విల్లె కూడా ప్రేక్షకుల నుండి మంచి సమీక్షలను సంపాదించింది. ఒడుం కుతీరా చదుం కుతిరా, డోంట్ ట్రబుల్ ది ట్రబుల్, కరాటే చంద్రన్, మారీసన్ వంటి ప్రాజెక్ట్‌లతో ఫహద్ క్షణం తీరిక లేనంత బిజీగా ఉన్నాడు.




# భైరవంపై హైప్ పెంచేస్తున్న మంచు మనోజ్ ప్రీ లుక్

నారా రోహిత్ బెల్లంకొండ శ్రీనివాస్, మంచు మనోజ్ లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ భైరవం . ఉగ్రం ఫేం విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ నుంచి ఇప్పటికే బెల్లంకొండ శ్రీనివాస్ ఫస్ట్ లుక్ లాంచ్ చేసిన మేకర్స్, ఇటీవలే నారా రోహిత్ పోస్టర్ కూడా షేర్ చేశారని తెలిసిందే. థ్రిల్లింగ్ యాక్షన్ ప్యాక్‌డ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమాలో నారా రోహిత్ వరదగా కనిపించబోతున్నాడు. తాజాగా మంచు మనోజ్ ప్రీ లుక్ లాంచ్ చేశారు. రాకింగ్ స్టార్ మంచు మనోజు కడెం, రింగ్ వేసుకున్న చేతిలో చుట్ట పట్టుకోవడం చూడొచ్చు. ఈ లుక్ నెట్టింట క్యూరియాసిటీ పెంచేస్తుంది. రేపు ఉదయం 11:07 గంటలకు మనోజు లుక్ విడుదల చేయనున్నట్టు తెలియజేశారు మేకర్స్. ఇంటెన్సివ్‌గా సాగే పాత్రలు, కోసం సిద్ధంగా ఉండండి.. బ్లాస్టింగ్ అప్‌డేట్స్‌తో త్వరలో మీ ముందుకు రాబోతుందంటూ మేకర్స్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నారు. ఈ మూవీని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు.

# గూస్‌బంప్స్ తెప్పిస్తున్న రాంచరణ్ గేమ్ ఛేంజర్ టీజర్ థీమ్



గ్లోబల్ స్టార్ రాంచరణ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2025 జనవరి 10న తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా లాంచ్ చేసిన గేమ్ ఛేంజర్ టీజర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది. తాజాగా అంచనా (ఊహించని) వేయలేని దాని కోసం ప్రిపరేషన్.. అంటూ గేమ్ ఛేంజర్ టీజర్ థీమ్ విడుదల చేశారు. అభిమానులు, మూవీ లవర్స్‌కు కావాల్సిన విజువల్ ట్రీట్ పక్కా అని టీజర్ థీమ్ చెప్పకనే చెబుతోంది.గేమ్ ఛేంజర్‌లో నవీన్ చంద్ర, సునీ ల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. గేమ్ ఛేంజర్‌కు కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుం డగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నాడు. ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# వారి కష్టానికి తగ్గ రెమ్యునరేషన్ ఇవ్వట్లేదు:



సాయి పల్లవి తాజాగా ఒక వర్గం అందుకుంటున్న రెమ్యునరేషన్ విషయంలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సౌత్ ఇండస్ట్రీలో ఎంతమంది హీరోయిన్స్ ఉన్నా కూడా అందులో సాయి పల్లవికి ఉండే క్రేజ్ చాలా ప్రత్యేకమైంది. డిఫరెంట్ నటనతో విశేష గుర్తింపు పొందిన సాయిపల్లవి.. తాజాగా ఒక వర్గం అందుకుంటున్న రెమ్యునరేషన్ విషయంలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కేవలం అద్భుతమైన నటనతోనే కాకుండా సహజత్వానికి, ప్రామాణికతకు ప్రాధాన్యత ఇచ్చే ఈ టాలెంటెడ్ హీరోయిన్.. కష్టపడే వారికి తగినంత పారితోషం ఇవ్వడం లేదనే అంశంపై తన ఆవేదనను పంచుకున్నారు. పరిశ్రమలో ఉన్న అనేక మంది హీరోయిన్లు తమ పారితోషికం కోసం పోరాడుతుంటే, సాయిపల్లవి మాత్రం తాను పనిచేస్తున్న వారి సంక్షేమం గురించి ఆలోచించడం విశేషం. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, "మన పరిశ్రమలో సహాయ దర్శకులు అనేక కష్టాలు పడుతున్నారు. వారి శ్రమకు తగిన పారితోషం ఇవ్వకపోవడం నిజంగా బాధకరం" అని పేర్కొన్నారు. అంతేకాకుండా బాలీవుడ్ పరిశ్రమలో సహాయ దర్శకులకు వారి కష్టానికి తగిన స్థాయిలో వేతనాలు ఉంటాయని, దక్షిణాది చిత్ర పరిశ్రమలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని ఆమె చెప్పుకొచ్చారు. "బాలీవుడ్లో ఒక సినిమా పూర్తి చేసిన సహాయ దర్శకుడు వెంటనే మరో ప్రాజెక్టుకు సిద్ధమవుతుంటాడు. కానీ మన దగ్గర మాత్రం వారి వేతనాలు సరైన స్థాయిలో ఉండకపోవడం వల్ల వారు తగిన గుర్తింపుని పొందడం కష్టమవుతోంది" అని అభిప్రాయపడ్డారు. సాయి పల్లవి చేసిన కామెంట్స్ ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారాయి. నిజానికి సహాయక దర్శకులకు కొందరు ఏళ్లతరబడి తక్కువ జీతాలు అందుకుంటున్నారు.

ఇలాంటి విషయాన్ని ఆమె హైలెట్ చేయడం.. మెచ్చుకోదగిన అంశం. ఇక సహజత్వానికి అధిక ప్రాధాన్యత ఇచ్చే సాయిపల్లవి, కథలో తన పాత్రకు, కథకు తగిన ప్రాముఖ్యత ఉంటేనే సినిమాలు చేయడానికి ఒప్పుకుంటుంది.

అలాగే, రెగ్యులర్ కమర్షియల్ సినిమాల ఆఫర్స్ వచ్చినప్పుడు వెంటనే నో చెప్పింది. ఆ విధంగా భారీ పారితోషకాలు వదిలిపెట్టిన సందర్భాలు చాలానే ఉన్నాయి. యాడ్స్ చేయకపోవడం, స్కిన్ షోకు దూరంగా ఉండటం వంటి అంశాలు ఆమెకు ప్రత్యేకమైన గుర్తింపును తీసుకువచ్చాయి. ఇక ప్రస్తుతం 'అమరన్' చిత్రంలో తన అద్భుత నటనతో అందరి ప్రశంసలు అందుకుంటున్న సాయిపల్లవి, త్వరలో తండేల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అలాగే బాలీవుడ్ లో రామాయణం అనే సినిమాలో సీత పాత్ర కనిపించనుండి

# వరుణ్ తేజ్ లేటెస్ట్ పాన్ ఇండియా మూవీ "మట్కా"

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన లేటెస్ట్ పాన్ ఇండియా మూవీ "మట్కా".కరుణ కుమార్ దర్శకత్వంలో ఈ యాక్షన్ ప్యాక్డ్ డ్రామా తెరకెక్కుతోంది. ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ ట్రెమండస్ రెస్పాన్స్ తెచ్చుకొని.. ఈ సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా థియేటర్లలోకి రాబోతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ జోరుగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా సెన్సార్ ఫార్మాలిటీస్ కూడా పూర్తి చేసుకున్నట్లు తెలుస్తోంది. "మట్కా" సినిమాకి సెన్సార్ బోర్డు (యు/ఎ) సర్టిఫికేట్‌ను జారీ చేసింది. టైటిల్స్‌తో కలిపి మొత్తం 2 గంటల 39 నిమిషాల నిడివి వచ్చింది. టైటిల్స్ లేకుండా, దాదాపు 2 గంటల 33 నిమిషాల రన్‌టైమ్‌తో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఒక మాస్ ఎంటర్‌టైనర్‌కి ఇది సరైన రన్‌టైమ్ అనే చెప్పాలి. ఫస్టాఫ్ 1 గంట 22 నిమిషాలు ఉంటే, సెకండాఫ్ 1 గంట 11 నిమిషాల నిడివి ఉంది. సినిమా కూడా చాలా బాగుందని సెన్సార్ టాక్ ని బట్టి తెలుస్తోంది. రేసీ స్క్రీన్‌ప్లేతో మొదటి నుండి చివరి వరకు ఆడియన్స్ ను ఎంగేజ్ చేస్తుందని, హై ఎనర్జీతో కూడిన రైడ్‌గా ఉంటుందని చెబుతున్నారు 'మట్కా' ఫస్ట్ హాఫ్‌లో ఇంటర్వెల్ బ్లాక్‌తో సహా 4 ఫైట్లు ఉన్నాయి. దాదాపు ప్రతి యాక్షన్ సీక్వెన్స్‌లో హై ఇచ్చే ఎలిమెంట్స్ ఉంటాయని తెలుస్తోంది. చివరి 20 నిమిషాల క్లైమాక్స్ యాక్షన్ ఎపిసోడ్ పెద్ద ఆకర్షణగా నిలుస్తుందని, సినిమాకే హైలైట్ అవుతుందని సెన్సార్ టాక్ చెబుతోంది. సెన్సార్ రిపోర్ట్ పూర్తిగా పాజిటివ్ గా ఉండటంతో చిత్ర బృందం ఖుషీగా ఉంది. ఇది కచ్చితంగా సినిమా అడ్వాన్స్ బుకింగ్స్, ఓపెనింగ్స్ పై భారీ ప్రభావం చూపిస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మట్కా అని టైటిల్ పెట్టినప్పటికీ, ఆ గేమ్ సినిమాలో ఒక భాగంగా మాత్రమే ఉంటుంది. ఇది హీరో వరుణ్ తేజ్ పోషించిన వాసు జీవితాన్ని చూపిస్తుంది. 16 ఏళ్ళ వయస్సు నుండి 52 ఏళ్ల వ్యక్తి వరకు అతని ప్రయాణాన్ని వివరిస్తుంది. కథంతా వైజాగ్ బ్యాక్ డ్రాప్ లో 1958 – 1982 మధ్య కాలంలో జరుగుతుంది. వాసు పాత్రకు తగ్గట్టుగా.. వయస్సు పెరిగే కొద్దీ వాయిస్, బాడీ లాంగ్వేజ్, స్క్రీన్ ప్రెజెన్స్‌లో వైవిధ్యాన్ని చూపించారు వరుణ్ తేజ్. ఇది అతని కెరీర్ లోని బెస్ట్ పెర్ఫార్మెన్స్ లలో ఒకటిగా నిలుస్తుందని చెబుతున్నారు. దర్శకుడు కరుణ కుమార్ 'పలాస' 'శ్రీదేవి సోడా సెంటర్' వంటి సెన్సిబుల్ సందేశాత్మక చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు "మట్కా" సినిమాని అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో పవర్ ప్యాక్డ్ యాక్షన్ డ్రామాగా తీర్చిదిద్దారు. వరుణ్ తేజ్ ను మాస్ హీరోగా ఆవిష్కరించే ప్రయత్నం చేసారు. ఇందులో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటించారు. సలోని, నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, సత్యం రాజేష్, జాన్ విజయ్, రవి శంకర్, మైమ్ గోపి తదితరులు కీలక సహాయ పాత్రలు పోషించారు. కిషోర్ కుమార్ అందించిన అద్భుతమైన సినిమాటోగ్రఫీ, జి.వి.ప్రకాష్ కుమార్ సమకూర్చిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్, కిరణ్ కుమార్ ప్రొడక్షన్ డిజైనింగ్ ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణగా మారబోతున్నాయి. నిర్మాణ విలువలు అత్యున్నత స్థాయిలో ఉన్నాయి. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్, %యా=% ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి సంయుక్తంగా ఈ




చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మించారు. ఓవరాల్ గా 'మట్కా' సెన్సార్ రిపోర్ట్ ని బట్టి, వరుణ్ తేజ్ ఈసారి గట్టిగా కొడతాడనే మాట వినిపిస్తోంది. సినిమాపై పూర్తి నమ్మకంతో ఉన్న మెగా హీరో.. దూకుడుగా ప్రచారం చేస్తున్నారు. ఇదే సినిమాపై అతడు ఎంత కాన్ఫిడెన్స్ తో ఉన్నాడనే విషయాన్ని స్పష్టం చేస్తోంది. కేవలం హైదరాబాద్ లోనే కాకుండా.. పాన్ ఇండియా వైడ్ గా ప్రమోట్ చేస్తున్నారు. ఇప్పటికే ముంబై చుట్టేసి వచ్చిన వరుణ్.. వైజాగ్ లో సక్సెస్ ఫుల్ గా గ్రాండ్ గా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఇదంతా సినిమాకి ప్లస్ అవుతుందని చెప్పాలి. సెన్సార్‌తో సహా అన్ని ఫార్మాలిటీస్‌ను పూర్తి చేసుకున్న ఈ చిత్రం.. గురువారం తెలుగుతో పాటుగా తమిళం కన్నడ మలయాళ హిందీ భాషల్లో విడుదల కానుంది.

# ఆఫిషియల్.. 'పుష్ప 2' ట్రైలర్ డేట్ ఫిక్స్..

ప్రపంచవ్యాప్తంగా పుష్ప గాడి రూల్ స్టార్ట్ అవ్వడానికి ఇంకా 24 రోజులు మాత్రమే అన్న విషయం తెలిసిందే. ఎప్పుడెప్పుడా అని అటు బన్నీ అభిమానులతో పాటు మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో ఈ సినిమా నుంచి వరుస అప్‌డేట్‌లను ఇస్తున్నారు మేకర్స్. ఇప్పటికే రష్మిక మందన్నా కొత్త పోస్టర్‌తో పాటు, శ్రీలీల పోస్టర్‌ను పంచుకున్న మేకర్స్ తాజాగా ట్రైలర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ సినిమా ట్రైలర్‌ను నవంబర్ 17(ఆదివారం)న సాయంత్రం 6.03 గంటలకు బిహార్ రాజధాని పాట్నాలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా పుష్ప నుంచి కొత్త పోస్టర్‌ను పంచుకుంది. అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో తెరకెక్కుతున్న ఈ మూవీని మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తుంది.

